# ACHLA

**(English/Telugu)**

**Test Booklet Code**
**పరీక్ష పుస్తక కోడ్**

# DD

*This Booklet contains **44** pages.* ఈ బుక్‌లెట్‌లో **44** పేజీలు ఉన్నాయి.

**Do not open this Test Booklet until you are asked to do so.**

ఈ బుక్‌లెట్‌ను తెరవమని చెప్పేవరకు తెరవవద్దు.

**Read carefully the Instructions on the Back Cover of this Test Booklet.**

ఈ పరీక్ష బుక్ లెట్ యొక్క వెనుక కవరుపై ఉన్న సూచనలను జాగ్రత్తగా చదవండి.

***Important Instructions :***

1. The Answer Sheet is inside this Test Booklet. When you are directed to open the Test Booklet, take out the Answer Sheet and fill in the particulars on **Side-1** and **Side-2** carefully with **blue/black** ball point pen only.
2. The test is of **3 hours** duration and Test Booklet contains **180** questions. Each question carries **4** marks. For each correct response, the candidate will get **4** marks. For each incorrect response, **one mark** will be deducted from the total scores. The maximum marks are 720.
3. Use **Blue/Black Ball Point Pen only** for writing particulars on this page/marking responses.
4. Rough work is to be done on the space provided for this purpose in the Test Booklet only.
5. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator before leaving the Room/Hall. The candidates are allowed to take away this Test Booklet with them.**
6. The CODE for this Booklet is **DD**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet is the same as that on this Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of both the Test Booklet and the Answer Sheet.
7. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Test Booklet/Answer Sheet.
8. Use of white fluid for correction is ***not*** permissible on the Answer Sheet.

**ముఖ్యమైన సూచనలు :**

1. జవాబు పత్రము పరీక్ష పుస్తకములో ఉన్నది. పరీక్ష పుస్తకము తెరిచి, జవాబు పత్రము తీసి **సైడు-1** మరియు **సైడు-2** లో మాత్రమే **బ్లూ/బ్లాక్** బాల్ పెన్‌తో వివరాలను నింపండి.
2. పరీక్ష సమయము **3 గంటలు** మరియు పరీక్ష పుస్తకములో **180** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు. సరియైన సమాధానానికి విద్యార్థి/విద్యార్థిని కి **4** మార్కులు ఇవ్వబడతాయి. ప్రతి తప్పు సమాధానానికి **ఒక మార్కుని** మొత్తం మార్కుల నుండి తీసివేస్తారు. గరిష్ట మార్కుల సంఖ్య 720.
3. ఈ పేజి/జవాబులు రాసే ప్రత్రంపై రాసేటపుడు **బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
4. రఫ్ (rough) పనిని ఈ ప్రశ్న పత్రములో ఇవ్వబడిన స్థలములో చెయ్యాలి.
5. **పరీక్ష పూర్తయిన తరువాత విద్యార్థి/విద్యార్థిని జవాబు పత్రాన్ని పరీక్ష గదిలోని ఇన్‌విజిలేటర్ (Invigilator) కు తప్పనిసరిగ వాపసు చెయ్యాలి. పరీక్ష పుస్తకాన్ని విద్యార్థి/విద్యార్థిని తనతో తీసుకొని పోవచ్చు.**
6. ఈ పుస్తకము యొక్క కోడ్ **DD**. జవాబు పత్రం యొక్క **సైడ్-2** పై ముద్రించిన కోడ్ దీనితో సరిపోయిందని నిర్ధారణ చేసుకోండి. ఏదేని వైరుధ్యము ఉన్నట్లైతే, విద్యార్థి/విద్యార్థిని ఈ విషయాన్ని ఇన్‌విజిలేటర్ దృష్టికి తీసుకొచ్చి వేరే పరీక్ష పుస్తకము మరియు జవాబు పత్రములను పొందవచ్చు.
7. జవాబు పత్రమును మడత పెట్టరాదు. జవాబు పత్రముపై అవాంచిత గీతలను గీయరాదు నీయొక్క రోల్ నంబరు (Roll number) ను దానికి పరీక్ష పుస్తకం/జవాబు పత్రంలో అనుమతించిన స్థలంలో కాకుండ వేరే చోట రాయకూడదు.
8. జవాబు పత్రములో సవరణలు చేయుటకు ఉపయోగించు తెల్లటి ద్రవము నిషేధించబడినది.

**In case of any ambiguity in translation of any question, English version shall be treated as final.**

**అనువాదంలో ఏదేని వ్యత్యాసం ఉన్నట్లైతే English లోనున్నది సరియైనదని భావించాలి.**

Name of the Candidate (in Capitals) : ______________________________

Roll Number : in figures ______________________________

: in words ______________________________

Centre of Examination (in Capitals) : ______________________________

Candidate's Signature : ______________ Invigilator's Signature : ______________

Facsimile signature stamp of
Centre Superintendent : ______________________________

**1.** A carbon resistor of $(47 \pm 4{\cdot}7)$ kΩ is to be marked with rings of different colours for its identification. The colour code sequence will be

(1) Violet – Yellow – Orange – Silver

(2) Yellow – Violet – Orange – Silver

(3) Yellow – Green – Violet – Gold

(4) Green – Orange – Violet – Gold

**2.** A battery consists of a variable number ‘n’ of identical cells (having internal resistance ‘r’ each) which are connected in series. The terminals of the battery are short-circuited and the current I is measured. Which of the graphs shows the correct relationship between I and n ?

(1) 


(2) 


(3) 


(4) 


**3.** A set of ‘n’ equal resistors, of value ‘R’ each, are connected in series to a battery of emf ‘E’ and internal resistance ‘R’. The current drawn is I. Now, the ‘n’ resistors are connected in parallel to the same battery. Then the current drawn from battery becomes 10 I. The value of ‘n’ is

(1) 10

(2) 11

(3) 20

(4) 9

**1.** ఒక $(47 \pm 4{\cdot}7)$ kΩ లు గల కార్బన్ నిరోధమునకు వివిధ రంగుల గీతలను పెట్టిదానిని గుర్తించుటకు ఈ క్రింది రంగుల కోడ్ అనుక్రమమును వాడవలెను

(1) నీలలోహితము – పసుపు – నారింజ – వెండి

(2) పసుపు – నీలలోహతము – నారింజ – వెండి

(3) పసుపు – ఆకుపచ్చ – నీలలోహితము – బంగారు

(4) ఆకుపచ్చ – నారింజ – నీలలోహితము – బంగారు

**2.** ఒక్కొక్క ఘటము యొక్క అంతర్నిరోధము ‘r’ ఉన్న, ‘n’ సర్వసమాన ఘటములు శ్రేణిలో కలుపబడిన బ్యాటరీ యొక్క కొనలు లఘువలయమునకు గురిచేసి విద్యుత్ ప్రవాహమును I కొలిచిరి. అయితే, I మరియు n ల మధ్య గీసిన ఈ క్రింది గ్రాఫ్‌లలో ఏది సరియైనది

(1) 


(2) 


(3) 


(4) 


**3.** సమాన నిరోధము ‘R’ గల ‘n’ నిరోధాల సెట్‌ను శ్రేణిలో ఒక, అంతర్నిరోధము ‘R’ మరియు విద్యుచ్ఛాలక బలము (emf) ‘E’ కలిగిన, ఘటమునకు కలిపిరి. ప్రవహిస్తున్న విద్యుత్తు I. ఇప్పుడు ఈ ‘n’ నిరోధాలను సమానంతరంగా అదే ఘటమునకు కలిపినచో ప్రవహించు బ్యాటరి విద్యుత్తు 10 I. అయితె ‘n’ విలువ

(1) 10

(2) 11

(3) 20

(4) 9

**4.** An electron falls from rest through a vertical distance h in a uniform and vertically upward directed electric field E. The direction of electric field is now reversed, keeping its magnitude the same. A proton is allowed to fall from rest in it through the same vertical distance h. The time of fall of the electron, in comparison to the time of fall of the proton is

(1) smaller

(2) 5 times greater

(3) 10 times greater

(4) equal

**5.** A tuning fork is used to produce resonance in a glass tube. The length of the air column in this tube can be adjusted by a variable piston. At room temperature of 27°C two successive resonances are produced at 20 cm and 73 cm of column length. If the frequency of the tuning fork is 320 Hz, the velocity of sound in air at 27°C is

(1) 330 m/s

(2) 339 m/s

(3) 350 m/s

(4) 300 m/s

**6.** A pendulum is hung from the roof of a sufficiently high building and is moving freely to and fro like a simple harmonic oscillator. The acceleration of the bob of the pendulum is 20 $m/s^2$ at a distance of 5 m from the mean position. The time period of oscillation is

(1) $2\pi$ s

(2) $\pi$ s

(3) 2 s

(4) 1 s

**7.** The electrostatic force between the metal plates of an isolated parallel plate capacitor C having a charge Q and area A, is

(1) independent of the distance between the plates.

(2) linearly proportional to the distance between the plates.

(3) proportional to the square root of the distance between the plates.

(4) inversely proportional to the distance between the plates.

**4.** ఏకరీతి నిలువుగా ఉన్న విద్యుత్‌క్షేత్రము (దిశపైకి) E లో, ఒక ఎలక్ట్రాను విశ్రాంతి స్థితి నుండి h నిలువు దూరములో పడినది. ఇప్పుడు విద్యుత్‌క్షేత్ర దిశను తల క్రిందులు చేసి (పరిమాణములో మార్పులేకుండా) ఒక ప్రోటానును, అంతే నిలువు దూరము h, లో విశ్రాంతి స్థితి నుండి విడిచినారు. అంత దూరంలో పడుటకు ఎలక్ట్రానుకు పట్టిన కాలము ప్రోటాను కాలముతో

(1) తక్కువ

(2) 5 రెట్లు ఎక్కువ

(3) 10 రెట్లు ఎక్కువ

(4) సమానము

**5.** ఒక గాజు గొట్టములో శృతిదండమునుపయోగించి అనునాదమును ఉత్పత్తి గానింపబడినది. గొట్టములోని గాలిపొడవును పిస్టనుతో మార్చుటక వీలు కలిగి ఉన్నది. గది ఉష్ణోగ్రత 27°C వద్ద 20 cm మరియు 73 cm పొడవులయందు రెండు అనుక్రమ అననాదములు ఉత్పత్తి చేయబడినవి. ఒక వేళ శృతి దండపు పౌనపున్యము 320 Hz అయినచో గది ఉష్ణోగ్రత 27°C వాయువు వద్ద ధ్వనివేగము

(1) 330 m/s

(2) 339 m/s

(3) 350 m/s

(4) 300 m/s

**6.** ఒక అతి ఎత్తైన భవనము యొక్క ఛత్తు నుండి వేలాడదీసిన లోలకము, సరళ హరాత్మక డోలకమువలె స్వేచ్ఛగా కదులుచున్నది. లోలకము యొక్క గుండు మధ్య బిందువు నుండి 5 m దూరంలో 20 $m/s^2$ త్వరణమును కలిగియున్నది. దాని యొక్క డోలనావర్తన కాలము

(1) $2\pi$ s

(2) $\pi$ s

(3) 2 s

(4) 1 s

**7.** వైశాల్యము A మరియు విద్యుదావేశము Q ఉన్న ఒక ఏకాంత సమాంతర పలకల కెపాసిటర్ C లోని లోహపలకల మధ్య స్థిర విద్యుత్ బలము

(1) వాటి మధ్య దూరమునకు సంబంధముండదు.

(2) వాటి మధ్య దూరమునకు రేఖీయానులోమానుపాత ములో ఉండును.

(3) వాటి మధ్య దూర వర్గమూలమునకు అనులోమానుపాతములో ఉండును.

(4) వాటి మధ్య దూరమునకు విలోమానుపాతములో ఉండును.

8. An electron of mass m with an initial velocity $\vec{V} = V_0 \hat{i}$ ($V_0 > 0$) enters an electric field $\vec{E} = -E_0 \hat{i}$ ($E_0$ = constant > 0) at t = 0. If $\lambda_0$ is its de-Broglie wavelength initially, then its de-Broglie wavelength at time t is

(1) $\dfrac{\lambda_0}{\left(1 + \dfrac{eE_0}{mV_0} t\right)}$

(2) $\lambda_0 \left(1 + \dfrac{eE_0}{mV_0} t\right)$

(3) $\lambda_0 t$

(4) $\lambda_0$

9. When the light of frequency $2v_0$ (where $v_0$ is threshold frequency), is incident on a metal plate, the maximum velocity of electrons emitted is $v_1$. When the frequency of the incident radiation is increased to $5v_0$, the maximum velocity of electrons emitted from the same plate is $v_2$. The ratio of $v_1$ to $v_2$ is

(1) 1 : 2

(2) 1 : 4

(3) 4 : 1

(4) 2 : 1

10. For a radioactive material, half-life is 10 minutes. If initially there are 600 number of nuclei, the time taken (in minutes) for the disintegration of 450 nuclei is

(1) 20

(2) 10

(3) 30

(4) 15

11. The ratio of kinetic energy to the total energy of an electron in a Bohr orbit of the hydrogen atom, is

(1) 1 : 1

(2) 1 : – 1

(3) 2 : – 1

(4) 1 : – 2

8. m ద్రవ్యరాశి గల ఒక ఎలక్ట్రాను $\vec{V} = V_0 \hat{i}$ ($V_0 > 0$) తొలి వేగముతో t = 0 సమయము వద్ద $\vec{E} = -E_0 \hat{i}$ ($E_0$ = స్థిరాంకము > 0) విద్యుత్ క్షేత్రములో ప్రవేశించినది. ఒక వేళ దాని తొలి డీ బ్రాగ్లీ తరంగదైర్ఘ్యము $\lambda_0$ అయినచో సమయము t వద్ద దాని డీ బ్రాగ్లీ తరంగదైర్ఘ్యము

(1) $\dfrac{\lambda_0}{\left(1 + \dfrac{eE_0}{mV_0} t\right)}$

(2) $\lambda_0 \left(1 + \dfrac{eE_0}{mV_0} t\right)$

(3) $\lambda_0 t$

(4) $\lambda_0$

9. $2v_0$ ($v_0$ అనునది ఆరంభ పౌనపున్యము) పౌనపున్యము గల ఒక కాంతి లోహపు తలముపై పతనము చెందినపుడు ఉద్గారము చెందిన ఎలక్ట్రానుల అత్యధికవేగము $v_1$. కాంతి పౌనపున్యమును $5v_0$ కు పెంచినపుడు, అదే లోహపు ప్లేటు నుండి వెలువడిన ఎలక్ట్రానుల అత్యధికవేగము $v_2$ అయినచో $v_1$ మరియు $v_2$ ల మధ్య నిష్పత్తి

(1) 1 : 2

(2) 1 : 4

(3) 4 : 1

(4) 2 : 1

10. ఒక రేడియోధార్మిక పదార్థపు అర్ధజీవితకాలము 10 ని.లు తొలుతగా 600 కేంద్రకాలు ఉన్నాయనుకుంటే 450 కేంద్రకాలు క్షయము చెందుటకు పట్టుకాలము (నిముశములలో)

(1) 20

(2) 10

(3) 30

(4) 15

11. హైడ్రోజన్ పరమాణువులోని బోర్ కక్ష్యలో గల ఎలక్ట్రాను గతిశక్తి మరియు మొత్తం శక్తుల నిష్పత్తి

(1) 1 : 1

(2) 1 : – 1

(3) 2 : – 1

(4) 1 : – 2


SPACE FOR ROUGH WORK

**12.** In the circuit shown in the figure, the input voltage $V_i$ is 20 V, $V_{BE} = 0$ and $V_{CE} = 0$. The values of $I_B$, $I_C$ and $\beta$ are given by




(1) $I_B = 40\ \mu A$, $I_C = 10\ mA$, $\beta = 250$

(2) $I_B = 25\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 200$

(3) $I_B = 20\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 250$

(4) $I_B = 40\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 125$

**13.** In the combination of the following gates the output Y can be written in terms of inputs A and B as




(1) $\overline{A \cdot B}$

(2) $A \cdot \overline{B} + \overline{A} \cdot B$

(3) $\overline{A \cdot B} + A \cdot B$

(4) $\overline{A + B}$

**14.** In a p-n junction diode, change in temperature due to heating

(1) affects only reverse resistance

(2) affects only forward resistance

(3) does not affect resistance of p-n junction

(4) affects the overall V – I characteristics of p-n junction

**12.** పటములో చూపిన వలయమునందు ఇన్ పుట్ వోల్టేజి ($V_i$) 20 V, $V_{BE} = 0$ వరియు $V_{CE} = 0$. $I_B$, $I_C$ మరియు $\beta$ విలు వలు వరుసగా




(1) $I_B = 40\ \mu A$, $I_C = 10\ mA$, $\beta = 250$

(2) $I_B = 25\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 200$

(3) $I_B = 20\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 250$

(4) $I_B = 40\ \mu A$, $I_C = 5\ mA$, $\beta = 125$

**13.** క్రింద చూపిన గేట్‌ల సంయోగములో A, B ఇన్‌పుట్‌లకు ఔట్‌పుట్ Y




(1) $\overline{A \cdot B}$

(2) $A \cdot \overline{B} + \overline{A} \cdot B$

(3) $\overline{A \cdot B} + A \cdot B$

(4) $\overline{A + B}$

**14.** వేడి చేయటంవల్ల p-n సంధి డయోడ్‌లో కలిగే ఉష్ణోగ్రతామార్పు

(1) ఉత్క్రమనిరోధమును మాత్రమే ప్రభావితము చేస్తుంది

(2) పురోగమన నిరోధమును మాత్రమే ప్రభావితము చేస్తుంది

(3) p-n సంధి నిరోధమును ప్రభావితము చేయదు

(4) p-n సంధి యొక్క పూర్తి V – I అభిలక్షణ ములను ప్రభావితము చేస్తుంది

**15.** A body initially at rest and sliding along a frictionless track from a height h (as shown in the figure) just completes a vertical circle of diameter AB = D. The height h is equal to




(1) $\frac{3}{2}D$

(2) D

(3) $\frac{7}{5}D$

(4) $\frac{5}{4}D$

**16.** Three objects, A : (a solid sphere), B : (a thin circular disk) and C : (a circular ring), each have the same mass M and radius R. They all spin with the same angular speed ω about their own symmetry axes. The amounts of work (W) required to bring them to rest, would satisfy the relation

(1) $W_C > W_B > W_A$

(2) $W_A > W_B > W_C$

(3) $W_B > W_A > W_C$

(4) $W_A > W_C > W_B$

**17.** A moving block having mass m, collides with another stationary block having mass 4m. The lighter block comes to rest after collision. When the initial velocity of the lighter block is v, then the value of coefficient of restitution (e) will be

(1) 0·5

(2) 0·25

(3) 0·8

(4) 0·4

**18.** Which one of the following statements is ***incorrect*** ?

(1) Rolling friction is smaller than sliding friction.

(2) Limiting value of static friction is directly proportional to normal reaction.

(3) Frictional force opposes the relative motion.

(4) Coefficient of sliding friction has dimensions of length.

**15.** తొలుతగా విశ్రాంతిస్థితిలో ఉన్న ఒక వస్తువు (పటములో చూపిన విధంగా) ఘర్షనలేని వాలుబల్లపై h ఎత్తునుండి జారుచున్నది. AB = D వ్యాసముగా గల ఒక నిలువు వృత్తమును పూర్తిచేసినచో h ఎత్తు




(1) $\frac{3}{2}D$

(2) D

(3) $\frac{7}{5}D$

(4) $\frac{5}{4}D$

**16.** ఒకే ద్రవ్యరాశి M మరియు వ్యాసర్ధము R కలిగిన మూడు వస్తువులు, A : (ఒక ఘనగోళము), B : (ఒక పలుచటి వృత్తాకార బిల్ల) మరియు C : (ఒక వృత్తాకార రింగు) ఒకే కోణీయ వడితో ω ఆత్మభ్రమణము చేయుచున్నవి (వాటి సౌష్టవాక్షము చుట్టూ) వాటిని విశ్రాంతి స్థితికి చేర్చుటకు చేయవలసిన పనులు (W) ఈ విధముగా సంబంధము కలిగి ఉన్నాయి

(1) $W_C > W_B > W_A$

(2) $W_A > W_B > W_C$

(3) $W_B > W_A > W_C$

(4) $W_A > W_C > W_B$

**17.** m ద్రవ్యరాశిగల ఒక దిమ్మ స్థిరంగా ఉన 4m ద్రవ్యరాశిగల మరొక దిమ్మతో అహోఘాతముచెందినది. తేలిక దిమ్మ అభిఘాతము తర్వాత విశ్రాంతి స్థితికి వచ్చినది. తేలిక దిమ్మ యొక్క తొలి వేగము v తయినచో పర్యావస్థాన గుణకపు (e) విలువ

(1) 0·5

(2) 0·25

(3) 0·8

(4) 0·4

**18.** ఈ క్రింది వివరణములలో ఏది **తప్పు** ?

(1) భ్రమణ ఘర్షణ జారుడు ఘర్షణ కంటె తక్కువ.

(2) స్థైతిక ఘర్షణ యొక్క సీమాంత విలువ అభిలంబ ప్రతి చర్యకు అనులోమానుపాతములో ఉండును.

(3) ఘర్షణ బలము సాపేక్ష గమనమును వ్యతిరేకించును.

(4) జారుడు ఘర్షణ గుణకము మరియు పొడవుల మితులు సమానము.

**19.** The moment of the force, $\vec{F} = 4\hat{i} + 5\hat{j} - 6\hat{k}$ at (2, 0, – 3), about the point (2, – 2, – 2), is given by

(1) $-8\hat{i} - 4\hat{j} - 7\hat{k}$

(2) $-4\hat{i} - \hat{j} - 8\hat{k}$

(3) $-7\hat{i} - 8\hat{j} - 4\hat{k}$

(4) $-7\hat{i} - 4\hat{j} - 8\hat{k}$

**20.** A toy car with charge q moves on a frictionless horizontal plane surface under the influence of a uniform electric field $\vec{E}$. Due to the force $q\vec{E}$, its velocity increases from 0 to 6 m/s in one second duration. At that instant the direction of the field is reversed. The car continues to move for two more seconds under the influence of this field. The average velocity and the average speed of the toy car between 0 to 3 seconds are respectively

(1) 2 m/s, 4 m/s

(2) 1 m/s, 3 m/s

(3) 1 m/s, 3·5 m/s

(4) 1·5 m/s, 3 m/s

**21.** A student measured the diameter of a small steel ball using a screw gauge of least count 0·001 cm. The main scale reading is 5 mm and zero of circular scale division coincides with 25 divisions above the reference level. If screw gauge has a zero error of – 0·004 cm, the correct diameter of the ball is

(1) 0·521 cm

(2) 0·525 cm

(3) 0·053 cm

(4) 0·529 cm

**22.** A block of mass m is placed on a smooth inclined wedge ABC of inclination θ as shown in the figure. The wedge is given an acceleration ‘a’ towards the right. The relation between a and θ for the block to remain stationary on the wedge is




(1) $a = \dfrac{g}{\text{cosec}\,\theta}$

(2) $a = \dfrac{g}{\sin\theta}$

(3) $a = g\cos\theta$

(4) $a = g\tan\theta$

**19.** (2, 0, – 3) బిందువు వద్ద $\vec{F} = 4\hat{i} + 5\hat{j} - 6\hat{k}$ యొక్క (2, – 2, – 2) బిందువు చుట్టూ బలభ్రామకము

(1) $-8\hat{i} - 4\hat{j} - 7\hat{k}$

(2) $-4\hat{i} - \hat{j} - 8\hat{k}$

(3) $-7\hat{i} - 8\hat{j} - 4\hat{k}$

(4) $-7\hat{i} - 4\hat{j} - 8\hat{k}$

**20.** q విద్యుదావేశమును కలిగిన ఒక బొమ్మ కారు ఏక రీతి విద్యుత్ క్షేత్ర $\vec{E}$ ప్రభావములోని ఒక ఘర్షణలేని క్షితిజ సమాంతర ఉపరితలముపై కదులుచున్నది. 1 సెకను కాలములో $q\vec{E}$ బలము వలన దాని వేగము సున్న నుండి 6 m/s కు పెరిగింది. ఆ సందర్భములో విద్యుత్ క్షేత్ర దిశను ఉత్క్రమించిరి. అదే క్షేత్రములో కారు మరో 2 సెకనులు కదిలింది. సున్న మరియు 3 సెకనుల వ్యవధిలో ఆ బొమ్మ కారు యొక్క సరాసరి వేగము మరియు సరాసరి వడి వరుసగా

(1) 2 m/s, 4 m/s

(2) 1 m/s, 3 m/s

(3) 1 m/s, 3·5 m/s

(4) 1·5 m/s, 3 m/s

**21.** ఒక విద్యార్థి 0·001 cm కనీసపు కొలత గలిగిన స్క్రూగేజిని ఉపయోగించి ఒక చిన్న ఉక్కు బంతి యొక్క వ్యాసమును కొలిచినాడు. మెయిన్ స్కేలు రీడింగు 5 mm మరియు వృత్తాకారపు స్కేలు సున్నా విభాగము 25 వ విభాగముతో కలుస్తున్నది (నిర్దేశ సాయిపైన). ఒకవేళ స్క్రూగేజి యొక్క శూన్యాంశ దోషము – 0·004 cm అయినచో సరియైన బంతి వ్యాసము

(1) 0·521 cm

(2) 0·525 cm

(3) 0·053 cm

(4) 0·529 cm

**22.** θ కోణము చేస్తూ ఉన్న ఒక కీలాకారము ABC పై పటములో చూపిన విధముగా ఒక m ద్రవ్యరాశి గల దిమ్మను ఉంచిరి. కీలాకారమునకు ‘a’ త్వరణమున కుడివైపు ఇచ్చినారు. కీలాకారముపై విశ్రాంతి స్థితిలో ఉండగలగటానికి a మరియు θ ల మధ్య ఉండ వలసిన సంబంధము




(1) $a = \dfrac{g}{\text{cosec}\,\theta}$

(2) $a = \dfrac{g}{\sin\theta}$

(3) $a = g\cos\theta$

(4) $a = g\tan\theta$

23. The volume (V) of a monatomic gas varies with its temperature (T), as shown in the graph. The ratio of work done by the gas, to the heat absorbed by it, when it undergoes a change from state A to state B, is




(1) $\frac{2}{5}$

(2) $\frac{2}{3}$

(3) $\frac{1}{3}$

(4) $\frac{2}{7}$

24. The fundamental frequency in an open organ pipe is equal to the third harmonic of a closed organ pipe. If the length of the closed organ pipe is 20 cm, the length of the open organ pipe is

(1) 13·2 cm

(2) 8 cm

(3) 12·5 cm

(4) 16 cm

25. At what temperature will the rms speed of oxygen molecules become just sufficient for escaping from the Earth's atmosphere ?

(Given :

Mass of oxygen molecule (m) = $2{\cdot}76 \times 10^{-26}$ kg

Boltzmann's constant $k_B = 1{\cdot}38 \times 10^{-23}$ J $K^{-1}$)

(1) $2{\cdot}508 \times 10^{4}$ K

(2) $8{\cdot}360 \times 10^{4}$ K

(3) $5{\cdot}016 \times 10^{4}$ K

(4) $1{\cdot}254 \times 10^{4}$ K

26. The efficiency of an ideal heat engine working between the freezing point and boiling point of water, is

(1) 26·8%

(2) 20%

(3) 6·25%

(4) 12·5%

23. ఏక పరమాణుక వాయువు యొక్క, ఉష్ణోగ్రత (T) తో మారుతున ఘనపరిమాణము (V) పటములో చూపిన విధముగా ఉన్నది. A స్థితి నుండి B స్థితికి మారుతున్నపుడ వాయువు చేసిన పనికి మరియు అది శోషణం చేసిన ఉష్ణమునకు గల నిష్పత్తి




(1) $\frac{2}{5}$

(2) $\frac{2}{3}$

(3) $\frac{1}{3}$

(4) $\frac{2}{7}$

24. తెరిచి యున ఆర్గాన్ గొట్టము యొక్క ప్రాథమిక పౌనపుణ్యము మరియు మూయబడిన ఆర్గాన్ గొట్టము యొక్క మూడవ అనుస్వరము సమానములు. ఒక వేళ మూసి ఉన్న ఆర్గాన్ గొట్టము పొడవు 20 cm అయితే, తెరిచి ఉన్న ఆర్గాన్ గొట్టపు పొడవెంత ?

(1) 13·2 cm

(2) 8 cm

(3) 12·5 cm

(4) 16 cm

25. ఆక్షిజను అణువుల వర్గమధ్యమూల వడి ఏ ఉష్ణోగ్రత వద్ద భూమినించి వాయుమండలము ఫలాయనము చెందుటక సరిపోవును ?

(ఇవ్వబడినవి :

ఆక్షిజన్ అణు ద్రవ్యరాశి (m) = $2{\cdot}76 \times 10^{-26}$ kg

బోల్ట్స్‌మన్ స్థిరాంకము $k_B = 1{\cdot}38 \times 10^{-23}$ J $K^{-1}$)

(1) $2{\cdot}508 \times 10^{4}$ K

(2) $8{\cdot}360 \times 10^{4}$ K

(3) $5{\cdot}016 \times 10^{4}$ K

(4) $1{\cdot}254 \times 10^{4}$ K

26. నీటి యొక్క ఘనీభవన స్థానము మరియు భాష్పీభవన స్థానముల మధ్య పని చేస్తున్న ఆదర్ష ఉష్ణయంత్రము యొక్క దక్షత

(1) 26·8%

(2) 20%

(3) 6·25%

(4) 12·5%

**27.** Unpolarised light is incident from air on a plane surface of a material of refractive index 'μ'. At a particular angle of incidence 'i', it is found that the reflected and refracted rays are perpendicular to each other. Which of the following options is correct for this situation ?

(1) Reflected light is polarised with its electric vector parallel to the plane of incidence

(2) Reflected light is polarised with its electric vector perpendicular to the plane of incidence

(3) $i = \sin^{-1}\left(\frac{1}{\mu}\right)$

(4) $i = \tan^{-1}\left(\frac{1}{\mu}\right)$

**28.** In Young's double slit experiment the separation d between the slits is 2 mm, the wavelength λ of the light used is 5896 Å and distance D between the screen and slits is 100 cm. It is found that the angular width of the fringes is 0·20°. To increase the fringe angular width to 0·21° (with same λ and D) the separation between the slits needs to be changed to

(1) 1·8 mm

(2) 1·9 mm

(3) 2·1 mm

(4) 1·7 mm

**29.** An astronomical refracting telescope will have large angular magnification and high angular resolution, when it has an objective lens of

(1) small focal length and large diameter

(2) large focal length and small diameter

(3) large focal length and large diameter

(4) small focal length and small diameter

**27.** వక్రీభవన గుణకము 'μ' గా ఉన్న పదార్థపు సమతల ఉపరితలంపై అధ్రువిత కాంతి గాలిలో పతనముగానించబడినది. ఒక నిర్దిష్ట పతనకోణము 'i' వద్ద పరావర్తన మరియు వక్రీభవన కిరణాలు ఒకదానికొకటి లంబంగా ఉన్నాయి. ఈ సందర్భానికి ఈ క్రింది వాటిలో ఏ జవాబు సరియైనది

(1) పతనము చెందిన ధృవిత కాంతి యొక్క విద్యుత్ సదిశ పతన తలిమునకు సమాంతరముగా ఉండును

(2) పతనము చెందిన ధృవితకాంతి యొక్క విద్యుత్ సదిశ పతన తలమునకు లంబంగా ఉండును

(3) $i = \sin^{-1}\left(\frac{1}{\mu}\right)$

(4) $i = \tan^{-1}\left(\frac{1}{\mu}\right)$

**28.** ఒక రెండు చీలికల యంగ్ ప్రయోగములో రెండు చీలికల d మధ్య దూరము 2 mm, వాడిన కాంతి తరంగదైర్ఘ్యము λ = 5896 Å మరియు చీలికలతెర మధ్య దూరము D, 100 cm. పట్టీల కోణీయ వెడల్పును 0·20° గా కనుగొన్నారు. అదే λ మరియు D తో కోణీయ పట్టీలవెడల్పును 0·21° చేయుటకు చీలికల మధ్య దూరమును మార్చవలసిన విలువ

(1) 1·8 mm

(2) 1·9 mm

(3) 2·1 mm

(4) 1·7 mm

**29.** ఒక భూగోళ వక్రీభవన దూరదర్శిణికి అధిక కోణీయ ఆవర్ధనము మరియు ఎఖ్కువ కోణీయ పృథక్కరణము ఉండాలంటే దాని వస్తు కటకమునకు ఉండవలసినది

(1) చిన్న నాభ్యంతరము మరియు అధిక వ్యాసము

(2) అధిక నాభ్యంతరము మరియు చిన్న వ్యాసము

(3) అధిక నాభ్యంతరము మరియు అధిక వ్యాసము

(4) చిన్న నాభ్యంతరము మరియు చిన్న వ్యాసము

**30.** An em wave is propagating in a medium with a velocity $\vec{V} = V\hat{i}$. The instantaneous oscillating electric field of this em wave is along +y axis. Then the direction of oscillating magnetic field of the em wave will be along

(1) – z direction
(2) + z direction
(3) – y direction
(4) – x direction

**31.** The refractive index of the material of a prism is $\sqrt{2}$ and the angle of the prism is 30°. One of the two refracting surfaces of the prism is made a mirror inwards, by silver coating. A beam of monochromatic light entering the prism from the other face will retrace its path (after reflection from the silvered surface) if its angle of incidence on the prism is

(1) 60°
(2) 45°
(3) 30°
(4) zero

**32.** An object is placed at a distance of 40 cm from a concave mirror of focal length 15 cm. If the object is displaced through a distance of 20 cm towards the mirror, the displacement of the image will be

(1) 30 cm away from the mirror
(2) 36 cm away from the mirror
(3) 30 cm towards the mirror
(4) 36 cm towards the mirror

**33.** The magnetic potential energy stored in a certain inductor is 25 mJ, when the current in the inductor is 60 mA. This inductor is of inductance

(1) 0·138 H
(2) 138·88 H
(3) 1·389 H
(4) 13·89 H

**30.** ఒక విద్యుదయస్కాంత తరంగము $\vec{V} = V\hat{i}$ వేగముతో ఒక యానకములో వ్యాపనము చెందు చున్నది. ఈ తరంగము యొక్క తాక్షణిక డోలాయమాన విద్యుత్‌క్షేత్రము + y అక్షము వెంబడి ఉన్నది. అయితే ఈ విద్యుదయస్కాంత తరంగపు అయస్కాంత డోలాయమాన క్షేత్రము యొక్క దిశ ఏ అక్షము వెంబడి ఉండును

(1) – z దిశ
(2) + z దిశ
(3) – y దిశ
(4) – x దిశ

**31.** ప్రిజము యొక్క కోణము 30° మరియు దానిని తయారు చేయటకు వాడిన పదార్థపు వక్రీభవన గుణకము $\sqrt{2}$. రెండు వక్రీభవన ఉపరితలములలో ఒకదానిని, లోపలివైపు వెండిపూత పూసిన దర్పణముగా చేసిరి. పట్టకము యొక్క మరొక తలము పై ఒక ఏక వర్ణకాంతి పుంజము ఏ పతనకోనములో పడితే వెండి పూతపూసిన తలపై పరావర్ధనము చెంది అదే దారిలో వెను దిరుగుతుంది

(1) 60°
(2) 45°
(3) 30°
(4) సున్న

**32.** 15 cm నాభ్యంతరము కలిగన ఒక పుటాకార దర్పణమునకు 40 cm దూరములో ఒక వస్తువును ఉంచినారు. ఒకవేళ వస్తువును దర్పణము వైపు 20 cm కదిలించినచో ప్రతిబింబములో జరుగు స్థానభ్రంశము

(1) దర్పణమునకు 30 cm దూరంగా
(2) దర్పణమునకు 36 cm దూరంగా
(3) దర్పణమువైపు 30 cm
(4) దర్పణమువైపు 36 cm

**33.** ప్రేరకములోని విద్యుత్ ప్రవాహము 60 mA ఉన్న పుడు దానిలోని అయస్కాంత స్థితిజశక్తి 25 mJ. ఈ ప్రేరకము యొక్క ప్రేరకత

(1) 0·138 H
(2) 138·88 H
(3) 1·389 H
(4) 13·89 H

**34.** Current sensitivity of a moving coil galvanometer is 5 div/mA and its voltage sensitivity (angular deflection per unit voltage applied) is 20 div/V. The resistance of the galvanometer is

(1) 40 Ω

(2) 25 Ω

(3) 250 Ω

(4) 500 Ω

**35.** A metallic rod of mass per unit length 0·5 kg $m^{-1}$ is lying horizontally on a smooth inclined plane which makes an angle of 30° with the horizontal. The rod is not allowed to slide down by flowing a current through it when a magnetic field of induction 0·25 T is acting on it in the vertical direction. The current flowing in the rod to keep it stationary is

(1) 7·14 A

(2) 5·98 A

(3) 14·76 A

(4) 11·32 A

**36.** An inductor 20 mH, a capacitor 100 μF and a resistor 50 Ω are connected in series across a source of emf, V = 10 sin 314 t. The power loss in the circuit is

(1) 0·79 W

(2) 0·43 W

(3) 2·74 W

(4) 1·13 W

**37.** A thin diamagnetic rod is placed vertically between the poles of an electromagnet. When the current in the electromagnet is switched on, then the diamagnetic rod is pushed up, out of the horizontal magnetic field. Hence the rod gains gravitational potential energy. The work required to do this comes from

(1) the current source

(2) the magnetic field

(3) the lattice structure of the material of the rod

(4) the induced electric field due to the changing magnetic field

**34.** ఒక కదులుచున తీగచుట్ట గాల్వనామీటర్ యొక్క విద్యుత్ ప్రవాహ సూక్ష్మ గ్రాహ్యత 5 div/mA, మరియు దాని వోల్టేజి సూక్ష్మ గ్రాహ్యత (ప్రమాణ అనువర్తిత వోల్టేజిలో జరిగిన కోణీయు అపవర్తనము) 20 div/V. అయినచో ఆ గాల్వనామీటర్ యొక్క నిరోధము

(1) 40 Ω

(2) 25 Ω

(3) 250 Ω

(4) 500 Ω

**35.** 30° కోణములో పెట్టిన ఒక మృదువాలు బల్లపై క్షితిజ సమాంతరముగా ఒక లోహపు 0·5 kg $m^{-1}$ కడ్డి ఉన్నది. ఈ కడ్డి క్రిందికి జారకుండుటకు దాని ద్వారా 0·25 T అయస్కాంత ప్రేరణను నిలువు దిశలో ఉంచి విద్యుత్ ప్రవాహన్ని కలుగ చేసినారు. ఈ కడ్డి నిలకడ స్థితిలో ఉండుటకు దాని ద్వారా ప్రవహిస్తున్న విద్యుత్ ప్రవాహపు విలువ

(1) 7·14 A

(2) 5·98 A

(3) 14·76 A

(4) 11·32 A

**36.** 20 mH ఒక ప్రేరకము, 100 μF కెపాసిటర్ మరియు 50 Ω నిరోధకములను శ్రేణిలో V = 10 sin 314 t విద్యుత్ ఛాలక బలమున (emf) కలిగిన జనకమున కడ్డముగా కలిపినారు. ఈ వలయములోని సామర్థ్య నష్టము

(1) 0·79 W

(2) 0·43 W

(3) 2·74 W

(4) 1·13 W

**37.** రెండు విద్యుదయస్కాంత ధృవముల మధ్య ఒక సన్నటి డయా అయస్కాంతపు కడ్డీని నిలువుగా పెట్ట బడినది. విద్యుదయస్కాంతములో విద్యుత్ ప్రవాహమును పంపించిన వెంటనే క్షితిజ సమాంతర అయస్కాంత క్షేత్రమునకు లంబంగా కడ్డిపైకి తోయబడినది. అందువల్ల కడ్డీ గురుత్వ స్థితిశక్తిని పొందును దీనికవసరమైన పని దేనినుండి వచ్చుకు

(1) విద్యుత్ ప్రవాహ జనకము

(2) అయస్కాంత క్షేత్రము

(3) కడ్డికి సంబంధించిన పదార్థము యొక్క లాటిస్ నిర్మాణము

(4) మారుతున అయస్కాంత క్షేత్రములో ప్రేరేపించ బడిన విద్యుత్ క్షేత్రము

38. A small sphere of radius 'r' falls from rest in a viscous liquid. As a result, heat is produced due to viscous force. The rate of production of heat when the sphere attains its terminal velocity, is proportional to

(1) $r^3$
(2) $r^2$
(3) $r^5$
(4) $r^4$

39. The power radiated by a black body is P and it radiates maximum energy at wavelength, $\lambda_0$. If the temperature of the black body is now changed so that it radiates maximum energy at wavelength $\frac{3}{4}\lambda_0$, the power radiated by it becomes nP. The value of n is

(1) $\frac{3}{4}$
(2) $\frac{4}{3}$
(3) $\frac{256}{81}$
(4) $\frac{81}{256}$

40. A sample of 0·1 g of water at 100°C and normal pressure ($1{\cdot}013 \times 10^5$ $Nm^{-2}$) requires 54 cal of heat energy to convert to steam at 100°C. If the volume of the steam produced is 167·1 cc, the change in internal energy of the sample, is

(1) 104·3 J
(2) 208·7 J
(3) 42·2 J
(4) 84·5 J

41. Two wires are made of the same material and have the same volume. The first wire has cross-sectional area A and the second wire has cross-sectional area 3A. If the length of the first wire is increased by $\Delta l$ on applying a force F, how much force is needed to stretch the second wire by the same amount ?

(1) 9 F
(2) 6 F
(3) 4 F
(4) F

38. 'r' వ్యాసార్ధము గల ఒక గోళము (చిన్న) విశ్రాంతి స్థితి నుండి ఒక స్నిగ్ధతా ద్రవములో పడినది. స్నిగ్ధతా బలము వలన, దీని ఫలితంగా అందులో ఉష్ణము పుట్టును. గోళము చరమవేగమును పొందినపుడు ఉత్పత్తి అయిన ఉష్ణోత్పత్తి రేటు దేనికి అనులోమానుపాతములో ఉండును

(1) $r^3$
(2) $r^2$
(3) $r^5$
(4) $r^4$

39. ఒక కృష్ణవస్తువు ఉద్గారించిన సామర్థ్యము P మరియు అది $\lambda_0$ తరంగదైర్ఘ్యము వద్ద గరిష్ఠ శక్తిని ఉద్గారిస్తుంది. దాని ఉష్ణోగ్రతను మార్చి గరిష్ఠ శక్తిని $\frac{3}{4}\lambda_0$తరంగదైర్ఘ్యము వద్ద పొందాలంటే అది ఉద్గారిస్తున్న సామర్థ్యము nP అవుతుంది. అయితే n విలువ

(1) $\frac{3}{4}$
(2) $\frac{4}{3}$
(3) $\frac{256}{81}$
(4) $\frac{81}{256}$

40. 100°C దగ్గర ఉన్న 0·1 g నీటిని సాధారణ పీడనము ($1{\cdot}013 \times 10^5$ $Nm^{-2}$) దగ్గర 100°C దగ్గరనే ఆవిరి గామార్చుటకు 54 కెలోరీలు కావలయును. పొందిన ఆవిరియొక్క ఘన పరిమాణము 167·1 cc అయితే దానిలోని అంతర్గత శక్తిలోని మార్పు

(1) 104·3 J
(2) 208·7 J
(3) 42·2 J
(4) 84·5 J

41. ఒకే విధమైన పదార్థముతో చేయబడిన రెండుతీగల ఘనపరిమాణము సమానము. మొదటి తీగ మధ్య చ్ఛేద వైశాల్యము A వరియు రెండవదాని మధ్యచ్ఛేద వైశాల్యము 3A. F బలమును ప్రయోగించి మొదటి తీగ యొక్క పొడవున $\Delta l$ కు పెంచగలిగితే, అంటే పొడవును పెంచుటలో రెండవ తీగ కువాడ వలసిన బలము

(1) 9 F
(2) 6 F
(3) 4 F
(4) F

**42.** A solid sphere is rotating freely about its symmetry axis in free space. The radius of the sphere is increased keeping its mass same. Which of the following physical quantities would remain constant for the sphere ?

(1) Angular velocity

(2) Moment of inertia

(3) Rotational kinetic energy

(4) Angular momentum

**43.** The kinetic energies of a planet in an elliptical orbit about the Sun, at positions A, B and C are $K_A$, $K_B$ and $K_C$, respectively. AC is the major axis and SB is perpendicular to AC at the position of the Sun S as shown in the figure. Then




(1) $K_A < K_B < K_C$

(2) $K_A > K_B > K_C$

(3) $K_B < K_A < K_C$

(4) $K_B > K_A > K_C$

**44.** A solid sphere is in rolling motion. In rolling motion a body possesses translational kinetic energy ($K_t$) as well as rotational kinetic energy ($K_r$) simultaneously. The ratio $K_t : (K_t + K_r)$ for the sphere is

(1) 7 : 10

(2) 5 : 7

(3) 10 : 7

(4) 2 : 5

**45.** If the mass of the Sun were ten times smaller and the universal gravitational constant were ten times larger in magnitude, which of the following is ***not*** correct ?

(1) Raindrops will fall faster.

(2) Walking on the ground would become more difficult.

(3) Time period of a simple pendulum on the Earth would decrease.

(4) 'g' on the Earth will not change.

**42.** ఒక గట్టి గోళము తన సౌష్టవాక్షముచుట్టు స్వేచ్ఛగా తిరుగుచున్నది (రిక్తాకాశములో). ద్రవ్యరాశి అంతే ఉంచుతూ గోళము యొక్క వ్యాసార్ధమును పెంచినారు. ఈ క్రింది ఏ భౌతికరాశి గోళమునకు సంబంధించిన స్థిరముగా ఉండును

(1) కోణీయ వేగము

(2) జడత్వ భ్రామకము

(3) భ్రమణ గతిశక్తి

(4) కోణీయ ద్రవ్య వేగము

**43.** ఒక గ్రహము యొక్క శక్తి దీర్ఘవృత్తీయ కక్షలో (సూర్యుడి చుట్టూ) A, B మరియు C స్థానముల వద్ద $K_A$, $K_B$ మరియు $K_C$. AC అనునది దీర్ఘాక్షము మరియు SB అనునది AC కి లంబము సూర్యని స్థానము S వద్ద పటములో జూపిన విధంగా. అయితే




(1) $K_A < K_B < K_C$

(2) $K_A > K_B > K_C$

(3) $K_B < K_A < K_C$

(4) $K_B > K_A > K_C$

**44.** ఒక గట్టి గోళము భ్రమణ చలనము చేయుచున్నది. భ్రమణ చలనములో వస్తువునకు ఏక కాలములో స్థానాంతరణ గమనము ($K_t$) మరియు భ్రమన గమనము ($K_r$) కలిగియుండును. గోళము యొక్క $K_t : (K_t + K_r)$ నిష్పత్తి

(1) 7 : 10

(2) 5 : 7

(3) 10 : 7

(4) 2 : 5

**45.** ఒక వేళ సూర్యుని ద్రవ్యరాశి 10 రెట్లు తక్కువవుండి, సార్వత్రిక గురుత్వాకర్షణ స్థిరాంకము 10 రెట్లు ఎక్కువ (పరిమాణాల్లో) అయి ఉంటే, ఈ క్రిందివాటిలో ఏది సరియైనది **కాదు** ?

(1) వర్షపు బిందువులు ఎక్కువ వేగంతో పడేవి.

(2) నేలమీద నడవటం ఎక్కువ కష్టమయ్యేది.

(3) లఘులోలకము యొక్క డోలనావర్తన కాలము భూమిమీద తగ్గేది.

(4) భూమిమీద 'g' విలువ మారేది కాదు.

46. Which of the following is an amino acid derived hormone ?

(1) Epinephrine
(2) Ecdysone
(3) Estradiol
(4) Estriol

47. Which of the following structures or regions is ***incorrectly*** paired with its function ?

(1) Medulla oblongata : controls respiration and cardiovascular reflexes.
(2) Limbic system : consists of fibre tracts that interconnect different regions of brain; controls movement.
(3) Hypothalamus : production of releasing hormones and regulation of temperature, hunger and thirst.
(4) Corpus callosum : band of fibers connecting left and right cerebral hemispheres.

48. The transparent lens in the human eye is held in its place by

(1) ligaments attached to the ciliary body
(2) ligaments attached to the iris
(3) smooth muscles attached to the iris
(4) smooth muscles attached to the ciliary body

49. Which of the following hormones can play a significant role in osteoporosis ?

(1) Aldosterone and Prolactin
(2) Progesterone and Aldosterone
(3) Estrogen and Parathyroid hormone
(4) Parathyroid hormone and Prolactin

46. అమైనో ఆమ్ల ఉత్పన్న హార్మోన్

(1) ఎపీనెఫ్రిన్
(2) ఇక్డైసన్
(3) ఈస్ట్రాడయాల్
(4) ఎస్ట్రియాల్

47. ఈ క్రింద పేర్కొన్నవానిలో ఒకదాని నిర్మాణంలేదా స్థానం దాని విధితో సరిగా జతపరిచిలేదు. దానిని గుర్తింపుము

(1) మజ్జాముఖవల : శ్వాసక్రియ, హృదయ రక్త ప్రసరణ స్పందనల నిర్వహణ.
(2) లింబిక్ వ్యవస్థ : మెదడులో వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తూనాడీ తంతువుల పట్టీలు ఉంటాయి.
(3) హైపోథలామస్ (అధోపర్యాంకం) : హార్మోన్ల తయారీ మరియు విడుదల చేస్తుంది ఉష్ణోగ్రత, ఆకలి మరియు దప్పికల నియంత్రణ.
(4) కార్పస్ కల్లోజమ్ : కుడి మరియు ఎడమ మస్తిష్కార్ధగోళాలను కలుపుతున్న నాడీతంతువుల పట్టీ.

48. మానవ నేత్రంలో పారదర్శక కటకం దాని నిర్దిష్టఅర స్థానంలో ఉంచడానికి కారణమైనవి

(1) శైలికామయ దేహానికి సంధించబడ్డ (సంలగ్నమయిన) స్నాయువులు
(2) తారకకు సంధింఛబడ్డ (సంలగ్నమయిన) స్నాయువులు
(3) తారకకు సంలగ్నమయిన నునుపు కండరాలు
(4) శైలికామయ దేహానికి సంలగ్నమయిన నునుపు కండరాలు

49. ఆస్టియోపోరోసిస్‌లో ఈ హార్మోన్‌ల ప్రముఖ పాత్ర పోషిస్తాయి

(1) ఆల్డోస్టిరాన్ మరియు ప్రోలాక్టిన్
(2) ప్రోజెస్టిరాన్ మరియు ఆల్డోస్టిరాన్
(3) ఇస్ట్రోజన్ మరియు పారాథైరాయిడ్ హార్మోన్
(4) పారాథైరాయిడ్ హార్మోన్ మరియు ప్రోలాక్టిన్

**50.** Ciliates differ from all other protozoans in

(1) using flagella for locomotion

(2) having a contractile vacuole for removing excess water

(3) using pseudopodia for capturing prey

(4) having two types of nuclei

**51.** Identify the vertebrate group of animals characterized by crop and gizzard in its digestive system.

(1) Amphibia

(2) Reptilia

(3) Aves

(4) Osteichthyes

**52.** Which of the following organisms are known as chief producers in the oceans ?

(1) Dinoflagellates

(2) Diatoms

(3) Cyanobacteria

(4) Euglenoids

**53.** Which one of these animals is ***not*** a homeotherm ?

(1) *Macropus*

(2) *Chelone*

(3) *Camelus*

(4) *Psittacula*

**54.** Which of the following animals does ***not*** undergo metamorphosis ?

(1) Earthworm

(2) Tunicate

(3) Moth

(4) Starfish

**55.** Which of the following features is used to identify a male cockroach from a female cockroach ?

(1) Presence of a boat shaped sternum on the $9^{th}$ abdominal segment

(2) Presence of caudal styles

(3) Forewings with darker tegmina

(4) Presence of anal cerci

**50.** మిగిలిన అన్ని ప్రోటోజోవా జీవులతో సీలియేటా జీవులు విభేదించునది దీనిలో

(1) చలనానికి కశాభాన్ని వినియోగిస్తాయి

(2) సంకోచరిక్తిక కలిగి అదనపు నీరును తొలగిస్తాయి

(3) భక్షకాలను పట్టు కోవడానికి మిథ్యాపాదాలను వినియోగిస్తాయి

(4) రెండురకాల కేంద్రకాలు కలిగి ఉంటాయి

**51.** సకశేరుకాలలో ఈ జీవులు ఆహారవాహిక మరియు ఆంతరజఠరమువాని జీర్ణ వ్యవస్థలో కలిగి ఉంటాయి

(1) ఉభయచరాలు

(2) సరీసృపాలు

(3) పక్షులు (ఎవీస్)

(4) ఆస్టిక్థిస్

**52.** సముద్రాలలో ఈ క్రింది జీవులను ముఖ్యమైన ఉత్పత్తిదారులుగా పరిగణిస్తారు

(1) డైనోఫ్లాజెల్లేట్లు

(2) డయాటమ్‌లు

(3) సయానోబాక్టీరియా

(4) యూగ్లినాయిడ్‌లు

**53.** ఈ క్రింది వానిలో ఉష్ణ రక్తజీవి **కానిది**

(1) మాక్రోపస్

(2) కీలోన్

(3) కామెలస్

(4) సిట్టాక్యులా

**54.** రూపవిక్రియ **చెందని** జీవి

(1) వానపాము

(2) ట్యూనికేటు

(3) మాత్

(4) సముద్ర నక్షత్రం

**55.** మగ బొద్దింకను ఆడ బొద్దింక నుండి ఈ లక్షణంతో గుర్తించడానికి ఉపయోగిస్తారు

(1) బోటు ఆకారంలో ఉన్న ఉరఃఫలకం 9వ ఉదరఖండితంలో ఉంటుంది

(2) పాయు కీలాలు ఉంటాయి

(3) పూర్వరెక్కలు నల్లని టెగ్మినానుకలిగి ఉంటాయి

(4) పాయుపారిగాలు ఉంటాయి

56. Which one of the following population interactions is widely used in medical science for the production of antibiotics ?

(1) Commensalism
(2) Mutualism
(3) Parasitism
(4) Amensalism

57. All of the following are included in 'Ex-situ conservation' *except*

(1) Wildlife safari parks
(2) Sacred groves
(3) Botanical gardens
(4) Seed banks

58. Match the items given in Column I with those in Column II and select the ***correct*** option given below :

| | *Column I* | | *Column II* |
|---|---|---|---|
| a. | Eutrophication | i. | UV-B radiation |
| b. | Sanitary landfill | ii. | Deforestation |
| c. | Snow blindness | iii. | Nutrient enrichment |
| d. | Jhum cultivation | iv. | Waste disposal |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | ii | i | iii | iv |
| (2) | i | iii | iv | ii |
| (3) | iii | iv | i | ii |
| (4) | i | ii | iv | iii |

59. In a growing population of a country,

(1) pre-reproductive individuals are more than the reproductive individuals.
(2) reproductive individuals are less than the post-reproductive individuals.
(3) reproductive and pre-reproductive individuals are equal in number.
(4) pre-reproductive individuals are less than the reproductive individuals.

60. Which part of poppy plant is used to obtain the drug "Smack" ?

(1) Flowers
(2) Latex
(3) Roots
(4) Leaves

56. ఈ క్రింద పేర్కోన్నవానిలో ఏది జనాభా అంతరచర్యలలోనిది వైద్యశాస్త్రంలో సూక్ష్మజీవ వినాశకాల ఉత్పత్తిలో ఎక్కువగా వినియోగించబడుతుంది

(1) సహభోజకత్వం
(2) ముచువాలిజం (అన్యోన్యాశ్రయ సహజీవనం)
(3) పరాన్నజీవత్వం
(4) ఎమెన్సాలిజం

57. ఈ క్రింద పేర్కోన్నవానిలో ఒక్కటి తప్ప మిగిలినవన్నీ 'ఎక్స్‌సైట్సు–సంరక్షణ'లో ఉన్నవి దానిని గుర్తింపుము

(1) వన్యప్రాణి సఫారీ ఉధ్యానవనం
(2) సాక్రెడ్ గ్రూవ్స్ (పవిత్ర వనాలు)
(3) బొటానికల్ గార్డెన్
(4) సీడ్ బ్యాంక్ (విత్తన భాండాగారం)

58. వరుస I మరియు II వరుసలకు పరిశీలించి సరియైన జతను గుర్తింపుము :

| | వరుస *I* | | వరుస *II* |
|---|---|---|---|
| a. | యూట్రాఫికేషన్ | i. | UV-B వికిరణ |
| b. | సానిటరీలాండ్‌ఫిల్ | ii. | అడవుల నరికివేత |
| c. | మంచు అంధత్వం | iii. | పోషకాల సమృద్ధీ |
| d. | ఝుమ్ సాగు | iv. | వ్యర్థల పరిష్కారం (తీసివేయడం) |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | ii | i | iii | iv |
| (2) | i | iii | iv | ii |
| (3) | iii | iv | i | ii |
| (4) | i | ii | iv | iii |

59. ఒక దేశంలో పెరుగుతున్న జనాభా ఉన్నయెడల

(1) ప్రత్యుత్పత్తి జరుపబోవునారు ప్రత్యుత్పత్తి జరిపేవారి సంఖ్య కంటే ఎక్కువగా ఉన్నారు.
(2) ప్రత్యుత్పత్తి జరుపువారు వయోవృద్ధుల (ప్రత్యుత్పత్తి జరిపినవారి) సంఖ్యకన్నా తక్కువగా ఉన్నారు.
(3) ప్రత్యుత్పత్తి జరిపేవారు జరుపబోవువార్ల సంఖ్య సమానంగా ఉన్నది.
(4) ప్రత్యుత్పత్తి జరుపబోవువారు ప్రత్యుత్పత్తి జరిపేవారి సంఖ్య కంటే తక్కువగా ఉన్నారు.

60. "నల్ల మందు" చెట్టు నుండి నల్ల మందుని తయారు చేయడానికి. ఈ భాగాన్ని వాడతారు

(1) పూలు
(2) లేటెక్స్
(3) వేర్లు
(4) ఆకులు

**61.** Hormones secreted by the placenta to maintain pregnancy are

(1) hCG, hPL, progestogens, prolactin

(2) hCG, hPL, estrogens, relaxin, oxytocin

(3) hCG, hPL, progestogens, estrogens

(4) hCG, progestogens, estrogens, glucocorticoids

**62.** The contraceptive 'SAHELI'

(1) blocks estrogen receptors in the uterus, preventing eggs from getting implanted.

(2) increases the concentration of estrogen and prevents ovulation in females.

(3) is an IUD.

(4) is a post-coital contraceptive.

**63.** The amnion of mammalian embryo is derived from

(1) ectoderm and mesoderm

(2) endoderm and mesoderm

(3) mesoderm and trophoblast

(4) ectoderm and endoderm

**64.** The difference between spermiogenesis and spermiation is

(1) In spermiogenesis spermatids are formed, while in spermiation spermatozoa are formed.

(2) In spermiogenesis spermatozoa are formed, while in spermiation spermatids are formed.

(3) In spermiogenesis spermatozoa from sertoli cells are released into the cavity of seminiferous tubules, while in spermiation spermatozoa are formed.

(4) In spermiogenesis spermatozoa are formed, while in spermiation spermatozoa are released from sertoli cells into the cavity of seminiferous tubules.

**61.** గర్భధారణ సమయంలో దాని నిర్వహణకు జరాయువు నుండి విడుదల అయ్యే హార్మోన్లు

(1) hCG, hPL, ప్రొజెస్టోజన్లు, ప్రోలాక్టిన్

(2) hCG, hPL, ఇస్ట్రోజన్లు, రిలాక్సిన్, ఆక్సిటోసిన్

(3) hCG, hPL, ప్రొజెస్టోజన్లు, ఇస్ట్రోజన్లు

(4) hCG, ప్రొజెస్టోజన్లు, ఇస్ట్రోజన్లు, గ్లూకోకార్టికాయిడ్లు

**62.** గర్భనిరోధక సాధనం 'సహేలీ' అనునది

(1) గర్భాశయంలో ఇస్ట్రోజెన్ గ్రాహకాలను నిరోధించి / దిగ్బంధంచేసి అండ ప్రతిస్థాపనను కాకుండా చేస్తుంది.

(2) ఇస్ట్రోజనె గాఢతను తనుపెంచుతుంది లేదా స్త్రీలలో అండోత్సర్గాన్ని నిరోధిస్తుంది.

(3) ఇది ఓక IUD.

(4) సంభోగానంతర గర్భ నిరోధక సాధనం.

**63.** క్షీరదాలలోని పిండము యొక్క ఉల్బము దీని నుండి ఏర్పడుతుంది

(1) బహిస్త్వచము మరియు మధ్యత్వచము

(2) అంతస్త్వచము మరియు మధ్య త్వచము

(3) మధ్యత్వచము మరియు ట్రోఫోబ్లాస్ట్

(4) బహిస్త్వచము మరియు అంతస్త్వచము

**64.** శుక్రకణ జననం మరియు శుక్రకణాల విడుదలలకు మధ్యగల తేడా

(1) శుక్రకణజననంలో శుక్రోత్పాదకాలు తయారవుతాయి శుక్రకణాల విడుదలలో శుక్రకణాలు తయారవుతాయి.

(2) శుక్రకణజననంలో శుక్రకణాలు తయారవు తాయి శుక్రకణాల విడుదలలో శుక్రోత్పాదకాలు తయారవుతాయి.

(3) శుక్రకణ జననంలో సెర్టోలీ కణాల నుండి శుక్రకణాలు శుక్రోత్పాదక నాళికల కుహరంలోకి విడుదల అవుతాయి. శుక్రకణాల విడుదలలో శుక్రకణాలు తయారవుతాయి.

(4) శుక్రకణజననంలో శుక్రకణాలు తయారవుతాయి శుక్రకణాల విడుదలలో శుక్రకణాలు సెర్టోలీ కణాల నుండి శుక్రోత్పాదకనాళికల కుహరంలోకి విడుదలవుతాయి.

**65.** Which of the following options correctly represents the lung conditions in asthma and emphysema, respectively ?

(1) Inflammation of bronchioles; Decreased respiratory surface
(2) Increased number of bronchioles; Increased respiratory surface
(3) Increased respiratory surface; Inflammation of bronchioles
(4) Decreased respiratory surface; Inflammation of bronchioles

**66.** Match the items given in Column I with those in Column II and select the ***correct*** option given below :

| | *Column I* | | *Column II* |
|---|---|---|---|
| a. | Tricuspid valve | i. | Between left atrium and left ventricle |
| b. | Bicuspid valve | ii. | Between right ventricle and pulmonary artery |
| c. | Semilunar valve | iii. | Between right atrium and right ventricle |

| | **a** | **b** | **c** |
|---|---|---|---|
| (1) | iii | i | ii |
| (2) | i | iii | ii |
| (3) | i | ii | iii |
| (4) | ii | i | iii |

**67.** Match the items given in Column I with those in Column II and select the ***correct*** option given below :

| | *Column I* | | *Column II* |
|---|---|---|---|
| a. | Tidal volume | i. | 2500 – 3000 mL |
| b. | Inspiratory Reserve volume | ii. | 1100 – 1200 mL |
| c. | Expiratory Reserve volume | iii. | 500 – 550 mL |
| d. | Residual volume | iv. | 1000 – 1100 mL |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iii | ii | i | iv |
| (2) | iii | i | iv | ii |
| (3) | i | iv | ii | iii |
| (4) | iv | iii | ii | i |

**65.** ఆస్మా (ఉబ్బసం) మరియు ఎంఫీసీమా వ్యాధుల సందర్భాలలో ఊపిరితిత్తుల స్థితులగురించి క్రింద ఇవ్వబడిన వానిలో సరియైన దానిని గుర్తింపుము

(1) వాయు నాళాల వాపు (శోధ); శ్వాస క్రియాతలం తగ్గ దల
(2) వాయు నాళాల సంఖ్య పెరుగు దల; శ్వాస క్రియా తలం పెరుగు దల
(3) శ్వాస క్రియా తలం పెరుగు దల; వాయు నాళాల వాపు (శోధ)
(4) శ్వాస క్రియాతలం తగ్గ దల; వాయు నాళాల నాళఆళ వాపు (శోధ)

**66.** వరుస I మరియు II వరుసలకు పరిశీలించి సరియైన జతను గుర్తింపుము :

| | వరుస *I* | | వరుస *II* |
|---|---|---|---|
| a. | త్రిపత్రకవాటం | i. | ఎడమ కర్ణిక మరియు ఎడమ జఠరికల మధ్య |
| b. | ద్విపత్రకవాటం | ii. | కుడి జఠరిక మరియు పుపుసధమల మధ్య |
| c. | అర్ధచంద్రాకార కవాటం | iii. | కుడి కర్ణిక మరియు కుడి జఠరికల మధ్య |

| | **a** | **b** | **c** |
|---|---|---|---|
| (1) | iii | i | ii |
| (2) | i | iii | ii |
| (3) | i | ii | iii |
| (4) | ii | i | iii |

**67.** వరుస I మరియు II వరుసలకు పరిశీలించి సరియైన జతను గుర్తింపుము :

| | వరుస *I* | | వరుస *II* |
|---|---|---|---|
| a. | టైడల్ వాల్యూమ్ | i. | 2500 – 3000 మి.లీ. |
| b. | ఉచ్ఛ్వాస నిలవ ఘన పరిమాణం | ii. | 1100 – 1200 మి.లీ. |
| c. | నిశ్వాస నిలవ ఘన పరిమాణం | iii. | 500 – 550 మి.లీ. |
| d. | అవశేష ఘన పరిమాణం | iv. | 1000 – 1100 మి.లీ. |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iii | ii | i | iv |
| (2) | iii | i | iv | ii |
| (3) | i | iv | ii | iii |
| (4) | iv | iii | ii | i |

**68.** Match the items given in Column I with those in Column II and select the ***correct*** option given below :

| | *Column I* | | *Column II* |
|---|---|---|---|
| a. | Glycosuria | i. | Accumulation of uric acid in joints |
| b. | Gout | ii. | Mass of crystallised salts within the kidney |
| c. | Renal calculi | iii. | Inflammation in glomeruli |
| d. | Glomerular nephritis | iv. | Presence of glucose in urine |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iii | ii | iv | i |
| (2) | i | ii | iii | iv |
| (3) | ii | iii | i | iv |
| (4) | iv | i | ii | iii |

**69.** Match the items given in Column I with those in Column II and select the ***correct*** option given below :

| | *Column I* *(Function)* | | *Column II* *(Part of Excretory System)* |
|---|---|---|---|
| a. | Ultrafiltration | i. | Henle's loop |
| b. | Concentration of urine | ii. | Ureter |
| c. | Transport of urine | iii. | Urinary bladder |
| d. | Storage of urine | iv. | Malpighian corpuscle |
| | | v. | Proximal convoluted tubule |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iv | v | ii | iii |
| (2) | iv | i | ii | iii |
| (3) | v | iv | i | ii |
| (4) | v | iv | i | iii |

**68.** వరుస I మరియు II వరుసలకు పరిశీలించి సరియైన జతను గుర్తింపుము :

| | *వరుస I* | | *వరుస II* |
|---|---|---|---|
| a. | గ్లైకోసూరియా | i. | కీళ్ళలో యూరికామ్లం చేరిక |
| b. | గౌట్ లేకవాతరోగం | ii. | మూత్రపిండంలో స్ఫటికీకరణం చెందన లవణాల రాశి |
| c. | వృక్క కాల్క్యులీ | iii. | రక్తనాళికాగుచ్ఛాల శోధ |
| d. | రక్త నాళికాగుచ్ఛాల నెఫ్రిటిస్ | iv. | మూత్రంలో గ్లూకోజ్ ఉండటం |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iii | ii | iv | i |
| (2) | i | ii | iii | iv |
| (3) | ii | iii | i | iv |
| (4) | iv | i | ii | iii |

**69.** వరుస I మరియు II వరుసలకు పరిశీలించి సరియైన జతను గుర్తింపుము :

| | *వరుస I* *(విధి)* | | *వరుస II* *(విసర్జక వ్యవస్థలోని భాగం)* |
|---|---|---|---|
| a. | సూక్ష్మగాలనం | i. | హెన్లీ శిక్యం |
| b. | మూత్ర గాఢత | ii. | మూత్రనాళం |
| c. | మూత్ర రవాణా | iii. | మూత్రాశయం |
| d. | మూత్రం నిలవ | iv. | మాల్పీఘియన్ కణం |
| | | v. | సమీప సంవళిత నాళిక |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (1) | iv | v | ii | iii |
| (2) | iv | i | ii | iii |
| (3) | v | iv | i | ii |
| (4) | v | iv | i | iii |

**70.** Which of the following events does ***not*** occur in rough endoplasmic reticulum ?

(1) Protein folding

(2) Protein glycosylation

(3) Cleavage of signal peptide

(4) Phospholipid synthesis

**71.** Which of these statements is ***incorrect*** ?

(1) Enzymes of TCA cycle are present in mitochondrial matrix.

(2) Glycolysis occurs in cytosol.

(3) Glycolysis operates as long as it is supplied with NAD that can pick up hydrogen atoms.

(4) Oxidative phosphorylation takes place in outer mitochondrial membrane.

**72.** Nissl bodies are mainly composed of

(1) Proteins and lipids

(2) DNA and RNA

(3) Nucleic acids and SER

(4) Free ribosomes and RER

**73.** Which of the following terms describe human dentition ?

(1) Thecodont, Diphyodont, Homodont

(2) Thecodont, Diphyodont, Heterodont

(3) Pleurodont, Monophyodont, Homodont

(4) Pleurodont, Diphyodont, Heterodont

**74.** Select the ***incorrect*** match :

(1) Lampbrush chromosomes – Diplotene bivalents

(2) Allosomes – Sex chromosomes

(3) Submetacentric chromosomes – L-shaped chromososmes

(4) Polytene chromosomes – Oocytes of amphibians

**75.** Many ribosomes may associate with a single mRNA to form multiple copies of a polypeptide simultaneously. Such strings of ribosomes are termed as

(1) Polysome

(2) Polyhedral bodies

(3) Plastidome

(4) Nucleosome

**70.** ఈ క్రింద పేర్కొన్నది గరుకు అంతర్జీవ ద్రవ్య జాలకంలో (RER) **జరుగదు**

(1) ప్రోటీన్ మడతపడుట

(2) ప్రోటీన్ గ్లైకోసైలేషన్

(3) సంకేత పెప్టైడ్ విదళనం

(4) ఫాస్ఫోలిపిడ్ సంశ్లేషణ

**71.** క్రింది వానిలో **సరిగాలేని** వ్యాఖ్యను గుర్తింపుము

(1) మైటోకాండ్రియాలోని మాత్రికలో TCA చక్రం యొక్క ఎంజైములు ఉంటాయి.

(2) గ్లైకాలిసిస్ సైటోసాల్‌లో జరుగుతుంది.

(3) హైడ్రోజన్ అణువులను స్వీకరించే NAD సరఫరా అయినంత కాలము గ్లైకాలిసిస్ జరుగుతుంది.

(4) బాహ్య మైటోకాండ్రియల్ త్వచములో ఆక్సిడేటివ్ ఫాస్ఫోరిలేషన్ జరుగుతుంది.

**72.** నిస్సిల్స్ అంగాలు వీనిని కలిగి ఉంటాయి

(1) ప్రోటీన్లు మరియు లిపిడ్లు

(2) DNA మరియు RNA

(3) కేంద్ర కామ్లాలు మరియు నునుపు అంతర్జీవ ద్రవ్యజాలకం (SER)

(4) స్వేచ్ఛా రైబోసోములు మరియు గరుకు అంతర్జీవద్రవ్య జాలకం (RER)

**73.** మానవ దంత విన్యాసం గురించి ఈ వర్ణన సరియైనది

(1) గర్తదంతి, ద్వివారదంతి, సమదంతి

(2) గర్తదంతి, ద్వివారదంతి, విషమదంతి

(3) ప్లూరోడాంట్, ఏకవారదంతి, సమదంతి

(4) ప్లూరోడాంట్, ద్వివారదంతి, విషమదంతి

**74.** సరిగా **జతపరచని** దానిని గుర్తింపుము :

(1) లాంప్‌బ్రష్ క్రోమోసోములు – డిప్లోటీన్ బైవలెంట్లు

(2) అల్లోసోములు – లైంగిక క్రోమోజోములు

(3) సబ్ మెటా సెంట్రిక్ క్రోమోసోములు – L-ఆకారపు క్రోమోసోములు

(4) పాలీటీన్ క్రోమోసోములు – ఉభయచరాలలోని స్త్రీబీజమాతృ కణాలు

